# ఎల్అండ్‌టి కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జీఎం(ఓసిపి)

**రామగిరి, జూన్ 12 నవభూమి న్యూస్:**రామగుండం-3 ఏరియా జి.యం.కార్యాలయంలో ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు, రామగుండం-1,2,3 ఏరియా ఇంజనీర్లు, మూడు ఏరియాలలోని వివిధ గనుల ప్రాజెక్ట్ ఇంజనీర్లతో కార్పొరేట్ ఉపరితల గనుల విభాగం జనరల్ మేనేజర్ డి.వి.సూర్యనారాయణరాజు, ఏరియా జి.యం. కొలిపాక నాగేశ్వర రావుతో కలిసి కాస్ట్ క్యాప్, డిపో అగ్రిమెంట్లు, భారీ యంత్రాల పని తీరు, యంత్రాల విడిభాగాలు, మరమ్మతులు లాంటి అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఆటంకం కలుగకుండా భారీ యంత్రాలను అందుబాటులో ఉంచాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని, విడి భాగాలను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. భారీ యంత్రాల నిర్వహణకు, మరమ్మతులకు సంబంధించి ఎల్ అండ్ టి కంపెనీ సర్వీస్ ఇంజనీర్లు సకాలంలో స్పందించే విధంగా చూడాలని ఆ కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు బాలభాస్కర్, రవిచంద్రన్, ఆర్జీ-1,2,3 ఏరియా ఇంజనీర్లు డి.వి.రావు, ఎం.నర్సింహారావు, వై.విజయశేఖరబాబు, వివిధ గనుల ప్రాజెక్టు ఇంజనీర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.



## ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానం, భూక్య హరిలాల్

### జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి పాఠశాల గ్రంథాలయానికి రూ.6000ల విలువగల పుస్తకాలను అందజేసిన ఉపాధ్యాయులు భూక్య హరిలాల్, జలగం రఘువీర్



**వర్ధన్నపేట జూన్ 6 (నవభూమి) :**వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాల గ్రంథాలయ అభివృద్ధికి బాటలు వేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు భూక్య హరిలాల్, జలగం రఘువీర్ పోటీ పరీక్షలకు ఉపయోగపడే 6000 రూపాయల విలువగల గ్రంథాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్, అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి ఉపాధ్యాయులు రెడ్డి మల్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఎంత టెక్నాలజీ పెరిగిన పుస్తకానికి ఉన్న విలువ తగ్గదని కొనియాడుతూ, చినిగిన చొక్కా నైనా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో , ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానం, మనం ఒక్కసారి తలదించి పుస్తకాన్ని చదివితే జీవితాంతం తలెత్తుకునేలా చేస్తుంది అనే మాటలను గుర్తు చేస్తూ గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన ఉపాధ్యాయులను ప్రశంసిస్తూ మిగతా ఉపాధ్యాయ మిత్రులు కూడా గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని గ్రామంలో ఉన్న విద్యావేత్తలు, యువకులు మీ దగ్గర ఉన్న పోటీ పరీక్షలకు సంబంధించిన ఏ పుస్తకాన్ని అయినా పాఠశాల గ్రంథాలయానికి అందిస్తే మీ పేరు మీద గ్రంథాలయంలో భద్రపరిచి భవిష్యత్ తరాలకు అందజేస్తామని హామీ ఇస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, మాధురి, నాగరాజు, శివకుమార్, ప్రభాకర్, అంగన్వాడీ టీచర్లు నీలమ్మ, కవిత, వివో ఏ లు కవిత, విజయలక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


### కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక

### చింతకాని,ఇబ్రహీంపల్లి గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**కాటారం,జూన్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని సబ్ సెంటర్ చింతకాని, ఇబ్రహీంపల్లె గ్రామంలో గురువారం రోజున కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక ఆద్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సంధర్భంగా డాక్టర్.మౌనిక మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని,త్రాగు నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాతనే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏంఎల్‌ఎచ్పి డాక్టర్.గీత,మహిళ హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,ఏఎన్ఎం సరోజన,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి: టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. రమేష్



**మహబూబాబాద్ టౌన్ జూన్ 12, నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలంటే ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు తప్పనిసరిగా ప్రారంభించాలని టిపిటిఎఫ్ (తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పటివరకు కేవలం 13 జిల్లాలలో మాత్రమే 210 పాఠశాలలకు మంజూరు చేయడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. మహబూబాబాద్ వంటి గిరిజనులు అధికంగా నివసించే వెనుకబడిన జిల్లాలో ఒక్క పాఠశాలలో కూడా ఈ తరగతులు ప్రారంభించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. విద్యా కమిషన్ సూచించినట్లు రాష్ట్రంలోని అన్ని 33 జిల్లాల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఇష్టానుసారంగా కొద్ది జిల్లాలకే పరిమితం చేయడం సరికాదని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని, వారి స్లాబ్ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో బిల్లులు రాక పూర్తి కాకుండా మిగిలిపోయిన మూత్రశాలలను తక్షణమే పూర్తి చేయాలని ఈ అంశాల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహణ

◆ విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల పంపిణీ









**మహబూబాబాద్ టౌన్ జూన్ 12, నవభూమి ప్రతినిధి:** కొత్త విద్యాసంవత్సరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమం మండల విద్యాధికారిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపారాణి ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. పాఠశాల పునఃప్రారంభ రోజున విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎంపీడీవో హరిప్రసాద్, ఏఎంఓ (అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్) చంద్రశేఖర్ అజాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించారు. పాఠశాల ఆవరణాన్ని రంగవల్లులు, బెలూన్లు, బొమ్మలతో అలంకరించారు. చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపారాణి మాట్లాడుతూ, విద్యనే మన భవిష్యత్తుకు పునాదని, పిల్లలు ఆనందంగా చదవాలన్నదే బడి బాట లక్ష్యమన్నారు. ఈ రోజు పిల్లలకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు ఇవ్వడం ద్వారా విద్యపై ఆసక్తిని పెంచడమే కాకుండా, విద్యా సమానత్వాన్ని కాపాడేందుకు ఇది ప్రాధాన్యత కలిగిన అడుగని అన్నారు. ఉపాధ్యాయులు పిల్లల బోధనలో శ్రద్ధ చూపుతూ, వారికి విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. ఎంపీడీవో హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై మరింత నమ్మకంతో తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. ఏఎంఓ చంద్రశేఖర్ అజాద్ మాట్లాడుతూ, విద్యను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, బడి బాట లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆశ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు బోధన విధానాలను నూతనంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్మ యాకయ్య, నారాయణ, యాదగిరి, కె. యాకయ్య, అమీనా కౌసర్, సమ్మిరెడ్డి, సంపత్, కిషన్, దేవేందర్, ప్రవీణ్ కుమార్, ఉప్పలయ్య, బాబునాయక్, ఇస్మాయిల్ పాషా, ప్రణయ్, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు నూతనోత్సాహం కలిగించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

### అంగన్వాడిల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌కు

# ప్రైవేటుకు దీటుగా ఏర్పాట్లు







**మిర్యాలగూడ నవభూమి, జూన్ 12:-** ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కోసం అంగన్వాడిల్లో ప్రైవేటుకు ధీటుగా ఊహించని విధంగా ప్రభుత్వం సదుపాయాలు కల్పించిందని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. గురువారం అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండలం బండమీదిగూడెం సెక్టార్ యాద్గారుపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని , అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు కలిగి ఉన్నాయని, ప్రీ స్కూల్ బుక్స్, భోదనోపకరనాలు, ఆట పాటల ద్వారా పిల్లల సృజనాత్మకను మెరుగుపరిచే విధంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ విద్యపైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అందరూ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడే నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని . ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాలు, పువ్వులతో అలంకరించబడి, అదేవిధంగా పాఠశాల ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు పుష్పాలు అందించి పండుగ వాతావరణంలో సంతోషకారంగా ఆహ్వానించారు. అదేవిధంగా బడిబాటకు సంబంధించిన నినాదాలతో అమ్మ మాట- అంగన్వాడీ బాటర్యాలీ ను నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించారు. ఆనంతరం పిల్లలు, తల్లిదండ్రులతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపరచారు. అదేవిధంగా పీఓ మమత అంగన్వాడీ కేంద్రంలో మొక్కను నాటి పోషణ వాటికను అభివృద్ధి చేయాలని, కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. ఈ విధంగా అందరికీ ప్రీ స్కూల్ పిల్లల నమోదు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలోగాంధీనగర్ సెక్టార్ సూపర్వైజర్ హేమాదేవివిద్యా కమిటీ చైర్మన్ ఆర్, వసంత, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ కె.భాగ్య లక్ష్మీ,సత్యలక్ష్మి, జె.లక్ష్మి, నాగూర్ బీ హెల్పర్ లక్మమ్మ,ఎఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

### నరేంద్ర మోడీ ప్రధాని హోదాలో ఉన్న

# ప్రజా సేవకుడు

◆ 11 యేండ్లలో దేశంలో అవినీతి రహిత పాలన ◆ రైతుల సంక్షేమమే అయన ధ్యేయం






**మెదక్ ప్రతినిధి నవభూమి:**గత పదకొండుసంవత్సరాలుగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ హోదా తో కాకుండా ప్రజా సేవకునిగా పనిచేశాడనిమాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మినారాయణ అన్నారు. గురువారం మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం లో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్పంతో సహకార కార్యక్రమాలు మరియు జిల్లా నిపుణుల సమావేశం, సంక్షేమ పథకాల యొక్క ఎగ్జిబిషన్ కార్యక్రమం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ , మరియు మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారా యణ మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల పాలన లో అవినీతి లేకుండా రైతుల, ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ప్రపంచ దేశాలకు సూపరిపాలన అందించిన ప్రధాని గా పేరు సంపాదిం చుకున్నట్లు వెల్లడించారు.రైతులకు ఫసల్ బీమా, కిసాన్ క్రెడిట్ కార్డు, తక్కువ ధరకే ఎరువులు, తదితర పథకాలను ప్రవేశ పెట్టి రైతు బంధావు దయ్యాడని ఆనందం వ్యక్తం చేశారు. గత పాలనలో ఎక్కడ జరగని రైల్వే, నేషనల్ హై వే కు కోట్ల లో నిధులు విడుదల చేశారాని గుర్తు చేశారు. జీడిపి లో సైతం భారత దేశం 4వ స్థానం లో దూసుకెళ్తుందని 2047 నాటికీ అభివృద్ధి చెందిన దేశం గా భరత్ నిలుస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత , జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఏం ఎల్ ఎన్ రెడ్డి , శ్రీనివాస్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ ,రాగీ రాములు , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , ఈ కార్యక్రమాల జిల్లా కన్వీనర్ రాములు నాయక్, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సతీష్ , ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండా శంకర్ ,జిల్లా సీనియర్ నాయకులు వెల్మకన్న రాజేందర్ , నారాయణ రెడ్డి , రంజిత్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

### 84 కల్యాణలక్ష్మి,32 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,జూన్ 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు గ్రామాలలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ నేరుగా లబ్ధి దారుల ఇంటివద్దకు వెళ్లి గురువారం రోజున మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దనే అందజేశారు. వివరాల్లోకి వెళితే కాటారం మండలంలోని గారెపల్లి,కొత్తపల్లి, శంకరాంపల్లి, ధన్వాడ,గంగారం,ఆదివారం పేట,దామెరకుంట, చింతకాని,ఇంకా కొన్ని గ్రామాలను కలుపుకుని మండలంలో 84 కల్యాణి లక్ష్మీ చెక్కులు,32 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధి దారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం

### కాటారం తహసీల్దార్ నాగరాజు

### కాటారంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును సందర్శించిన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్



**కాటారం,జూన్ 12 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ చట్టం 2025 ద్వారా భూ సమస్యల పై సత్వర పరస్కారం చేసుకోవచ్చు అని కాటారం తహశీల్దార్ నాగరాజు అన్నారు. గురువారం రోజున కాటారం మండలం లోని కాటారం,జాదురావుపేట గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది తో కలిసి భూ సమస్యల పై రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కాటారంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును సందర్శించి అధికారులకు పలు సూచనలు సలహాలు సూచించారు. సంభందిత రిజిస్టర్ లను పరిశీలించి,దరఖాస్తుల స్వీకరణ,వర్గీకరణ, నమోదు ప్రక్రియను ఆఫ్ లైన్,ఆన్లైన్ విధానాలలో సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతిరోజూ నిర్వహిస్తున్న నివేదికను సమయానికి సమర్పించాలని సూచించారు. గురువారం నిర్వహించిన రెండు గ్రామాల రెవిన్యూ సదస్సులలో భూ సమస్యల పై కాటారం గ్రామంలో 397 దరఖాస్తులు,జాదురావు పేట గ్రామంలో 146 దరఖాస్తులు మొత్తం 543 దరఖాస్తులు ఈ రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించినట్లు కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుబేదారిలో ఉద్యోగ అవకాశాలకై శిక్షణ

### సహకారం అందించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్

**హన్మకొండ జూన్ 12 నవభూమి ప్రతినిధి:** హన్మకొండ సుబేదారి లోని కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా కళాశాల విద్యార్థులకు కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో ఏడు రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. ఎస్. జ్యోతి అధ్యక్షతన జూన్ 5వ తేదీన ప్రారంభించి జూన్ 12వ తేదీన ముగించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల ద్వారా నైపుణ్యం పెంచుకోవాలని, ఉద్యోగ అవకాశాలను పొందాలని, ఎవరి కాళ్ళ పైన వాళ్ళు నిలబడాలని, ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్థిరత్వం అనేది చాలా ముఖ్యమని సూచించారు. త్వరలో కళాశాలలో ప్రాంగణ నియామకాలను కూడా నిర్వహిస్తామని, కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్లేస్మెంట్ ఇంచార్జ్ డాక్టర్. కె.భాగ్యలక్ష్మి తెలపడం జరిగింది. ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం పూర్తయిన సుమారు 30 మంది విద్యార్థులకు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు కె.విక్రమ్, ఎల్. రాకేష్ లాంగ్వేజ్ కమ్యూనికేషన్ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూ, డెసిషన్ మేకింగ్ స్కిల్స్, రెస్యూమే రైటింగ్ మొదలైన వాటిపై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను అందజేస్తూ విద్యార్థులను అభినందించడం జరిగింది.





## సమస్యల బడి గంటలు

**ఖమ్మం-నవభూమి** :పేరులో తప్ప మిగతా ఏ ఒక్క అంశంలోనూ నూతనత్వం లేకుండా ఈ నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతుండడం గమనార్హం. విద్యారంగాన్ని ఏళ్లకేళ్లుగా పట్టిపీడిస్తున్న పాఠశాలల హేతుబద్ధీకరణ, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఊసెత్తకుండానే విద్యాసంవత్సరం మొదలవుతుండడం.. ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యాభిమానులకు తీవ్ర నిరాశను కలిగిస్తోంది. విద్యారంగాన్ని మరింత పటిష్టం చేస్తామని, అదే తమ తొలి ప్రాధాన్యమని.. రాష్ట్రంలో కొలువుదీరిన కొత్తలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించుకుంది. పైగా అట్టహాసంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను కూడా ఏర్పాటు చేసింది.దీంతోపాటు తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసి.. దానికి చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని నియమించింది. ముందుగా పాఠశాలలను క్రమద్ధీకరిస్తామని, దాంతోపాటే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేపడుతామని ప్రకటించింది. ఈ ప్రక్రియను వేసవి సెలవుల్లోగా ముగిస్తామని, నూతన విద్యాసంవత్సరాన్ని పండుగ వాతావరణంలో ప్రారంభిస్తామని గొప్పలు చెప్పింది. కానీ.. ఆచరణలో మాత్రం ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం గమనార్హం.

## ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాల పంపిణీ



**మహబూబాబాద్ టౌన్ జూన్ 12, నవభూమి ప్రతినిధి:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యాసంవత్సరం ప్రారంభ సందర్భంగా విద్యార్థులకు ఒక జత యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి రూపారాణి ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ, శుక్రవారం పాఠశాల ప్రాంగణంలోని సరస్వతీ దేవి విగ్రహం వద్ద 1వ తరగతిలో చేరిన విద్యార్థుల కోసం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలతో పాటు హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక పెద్దలు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, విద్యారంగంలో ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయం అన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే








**పాలకుర్తి నవభూమి జూన్ 12 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణపురం,విష్ణుపురం (హరిజన కాలనీ) గ్రామాల్లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు ,డ్రైనేజీ వ్యవస్థ పనులకు సీఆర్ఆర్ నిధులు పథకం ద్వారా మంజూరూ అవ్వగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారూ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు పల్లెలను పట్టించుకున్నా పాపాన పోలేదు.మౌలిక సదుపాయాల్లేని గ్రామాలు ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి .ప్రజల అవసరాలను పట్టించుకుని అభివృద్ధి పనులు చేపట్టడమే ప్రస్తుత మా ప్రభుత్వ ధ్యేయం. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలుగుతారు.ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాం, అని అన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోండి, కష్టపడ్డ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం, అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,జిల్లా కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ మధార్,తీగరం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు గిలకత్తుల సుధాకర్,మండల నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ,గోనె మహేందర్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్,పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు గాను ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితునికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పరామర్శ

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి జూన్ 12** :జనగామ జిల్లా కొడకండ్ల మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భిక్షపతి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండలోని శ్రీనివాస హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా,విషయం తెలుసుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి గురువారం ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో విచారించి,బాధితునికి మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చూడాలని సూచించారు.బాధితుడు భిక్షపతి కుటుంబ సభ్యులకు ధైర్యం అందిస్తూ, ఎటువంటి అవసరమైనా తక్షణమే సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీకి నిబద్ధతతో పని చేస్తున్న నేతలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

### పోచంపల్లి చేనేత వస్త్ర కళ

# నైపుణ్యం ఎంతో అద్భుతంగా ఉంది

◆ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు వర్మ ◆ గవర్నర్‌కి స్వాగతం తెలుపుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా అయ్యర్



















**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 12 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం పోచంపల్లి చేనేత వస్త్ర కళాని కళా నైపుణ్యాన్ని సందర్శించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ దంపతులు పోచంపల్లి సందర్శించారు ఈ సందర్భంగా. ఈ సందర్భంగా చేనేత జోలి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిసిపి ఆకాంక్ష యాదవ్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతాన్ని తెలిపారు. ఈ సందర్భంగా టూరిజం పార్క్ పక్కన ఉన్న పెండం కృష్ణ, భారత మధు భారత భాస్కర్ చేనేత కార్మికుల గృహాలను గవర్నర్ దంపతులు సందర్శించారు ఈ సందర్భంగా చేనేత కార్మికులు వారికి మంగళ నీరాజనులతో హారతులు పలికి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ దంపతులు చేనేత కళా ప్రక్రియను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారు అనే అంశాలని వారి నుంచి తెలుసుకున్నారు. అనంతరం టూరిజం పార్కులో పోలీసులు గవర్నర్ కి గౌరవ వందనాన్ని అందించారు అనంతరం టూరిజం పార్క్ లోని చేనేత మ్యూజియం లోని చేనేత లఘు చిత్రాన్ని గవర్నర్ దంపతులు తిలకించారు. అనంతరం చేనేత మ్యూజియంలో మగ్గం ప్రక్రియతో పాటు వస్త్రానికి సంబంధించిన అన్ని ప్రక్రియలను వారు తిలకించారు. అనంతరం టూరిజం పార్కులో ఏర్పాటు చేనేత వ్యాపారులు ఏర్పాటుచేసిన వస్త్ర వారు సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో పరిశ్రమ స్థితిగతులతో పాటువ్యాపారానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్రిపుర రాష్ట్ర వాసినేని నేను చేనేత ప్రక్రియ కలను చూస్తూనే పెరిగానని ఆయన తెలిపారు కానీ ప్రపంచంలో అత్యంత అలా నైపుణ్యం కలిగిన వస్త్రాలు పోచంపల్లి అవి పంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపుకు నోచుకొని ఉన్నాయని అన్నారు. కార్మికులు వస్త్ర ప్రక్రియలో రంగుల అద్దకం ద్వారా ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. పోచంపల్లి చేనేత కార్మికులు అంతర్జాతీయ స్థాయికి వస్త్రాల ఎగుమతి చేసే అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కాగా కటింగ్ ప్రమోషన్ ఎగుమతి ఉత్పత్తుల దృష్టి సారించడం ద్వారా ఎంతో కళా నైపుణ్యం కలిగిన వస్త్రాలకు మరింత గిరాకీతోపాటు కార్మికుల అభివృద్ధికి చేదోడు అవుతుందని ఆయన తెలిపారు. కాగా ఇంత వస్త్ర నైపుణ్యం కలిగిన ఈ వస్త్రాలకు ప్రింటెడ్ వస్త్రాలతో కార్మికుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని దానికి అనుగుణంగా కార్మికుల సమస్యల కోసం కేంద్రానికి తెలియజేస్తానని ఆయన అన్నారు. వారసత్వ సంపద అయిన ఇక్కత్ పరిశ్రమని కాపాడుకోవడం అందరిపై ఉందని దీని లో ఉన్న అన్ని సమస్యలను తెలుసుకుని రానున్న రోజుల్లో వీటి పరిష్కరించే దిశగా ముందుకెళ్తామని ఆయన తెలిపారు.సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య గారు మాట్లాడుతూ చేనేత కార్మికులు చేనేత కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి పేరిట అవార్డులను రూపొందించి వారి చూపించిన ప్రతిప ఆధారంగా ఎంపిక చేసి 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ఆమె తెలిపారు దీంతోపాటు నేతన్న పొదుపు పథకం, బీమా పథకం తో పాటు చేనేత కార్మికులు లక్ష రూపాయలు ప్రభుత్వం అందించిందని ఆమె తెలిపారు. వారి అభివృద్ధి తోడ్పడేందుకు ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టడం కాకుండా అమలు చేస్తూ వారి అభివృద్ధి కల్లో భాగస్వామ్యం ఉందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ సుందరి మనుల రాకతో పోచంపల్లి మరోసారి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రావడంతో పాటు ఇక్కడి వస్త్ర ఉత్పత్తులకు గిరాకీ పెరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తృప్తి పండు పొదుపు కార్మికులకు అందించి వారి అభివృద్ధికి తోడ్పడిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ దంపతులను పలు శాఖల అధికారులు ఘనంగా సన్మానం చేశారు.వీరితోపాటు హ్యాండ్లూమ్ జెడి లక్ష్మీనారాయణ, ఇందుమతి, ఆర్డిడి పద్మ, పద్మశ్రీలు గజం గోవర్ధన్ ,గజం అంజయ్య, చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్, నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ హోల్డర్ తడక రమేష్, టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, తదితరులు పాల్గొన్నారు.

### బ్రాహ్మణపల్లి పాఠశాల రాష్ట్ర స్థాయిలో

# ఉత్తమ పాఠశాలగా ఎదగాలి









**మహబూబాబాద్ టౌన్ జూన్ 12, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా లోని ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లిలో పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులను డప్పు చప్పుళ్లతో ఆహ్వానించగా, పాఠశాల ఆవరణను మామిడి తోరణాలు, పూలదండలతో శోభాయమానంగా అలంకరించారు.. పాఠశాల ప్రాంగణంలో ఆనందదాయక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, బ్రాహ్మణపల్లి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు పెంపొందించడంలో అనూహ్యమైన కృషి చేస్తున్నారన్నారు. వేసవి సెలవుల్లో నెలరోజుల పాటు సమ్మర్ క్లాసులు నిర్వహించడం పాఠశాల ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.ఈ పాఠశాల బెస్ట్ ప్రాక్టీసెస్ కింద జిల్లా నుంచి ఎంపికై రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ధారావత్ బద్రునాయక్, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో వసతి కల్పన కోసం, కొమ్ముగూడెం, లక్ష్మీపురం తండాల నుంచి వచ్చే విద్యార్థుల రవాణా ఖర్చును ఎన్జీవోల సహకారంతో సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే నెల రోజుల్లో ఆట వస్తువులను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి గ్రామస్థులందరినీ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములుగా మార్చాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో పని చేస్తూ, బ్రాహ్మణపల్లి పాఠశాలను భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా నిలిపేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల క్యాలెండర్‌ను డీఈఓ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఈదుల పూసపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య, ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాశ్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షరీఫ్, అఫ్రోజ్, ఎలుగు మహేష్, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం

### విజయవంతంగా బడిబాట


### కార్యక్రమాలు పాఠ్య పుస్తకాల పంపిణీ





**మహాముత్తారం జూన్ 12 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాముత్తారం గ్రామంలో బడి ప్రారంభ సమయంలో మ్యాజిక్ వాహనంతో వినూతన రీతిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అటు యామనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంపీడీవో శ్రీనివాస్ రావు చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించబడుతుందని పిల్లల భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్య నిర్మితమవుతుందని తెలుపారు. పిల్లలకు ఉచితంగా రెండు జతల బట్టలు మరియు పుస్తకాలు వర్క్ బుక్కులు నోట్ బుక్స్ అందించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే నేర్పించడం జరుగుతుందని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థిని విద్యార్థులను పంపించి పాఠశాలలను పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాచర్ల శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు అయిత తిరుపతి, రాంసింగ్, కవిత ,అపర్ణ, అనిల్, శారద, దేవ్ సింగ్,రోజా, శ్రీనివాస్, విజయ్ కుమార్, భాగ్యలక్ష్మి, అరుణ, ప్రమోద, స్వాతి పాల్గొన్నారు.

## సామెతలతో హితబోధ శతకం పుస్తకావిష్కరణ



**మిర్యాలగూడ నవభూమి జూన్ 12:-** సామెతలతో పద్యాలనేది ఎవరు చేపట్టని కొత్త ప్రక్రియగా తేలికైన పదాలతో 102 సామెతలతో చక్కటి పద్యాలను ఆటవెలదిలో రచయిత రాసినట్లు కార్యక్రమ అధ్యక్షులు, అష్టావధాని శ్రీ కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు.బుధవారం స్థానిక విద్యానగర్ కాలనీ వరసిద్ధి వినాయక దేవాలయంలో భాషా ప్రవీణ వారణాసి ఆంజనేయులు రచించిన సామెతలతో హితబోధ శతకము పుస్తకావిష్కరణ కవులు, కళాకారులు, తెలుగు భాష ప్రవీణుల, పండితుల హర్షద్వానాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృగశిర కార్తె పూర్ణిమలో ఏరువాక సాగుతున్నట్లుగా సామెతలతో హితబోధ శతకం అజరామర కీర్తిని పొందినట్లు కొనియాడారు.కార్యక్రమంలో గౌరవ అతిధులు తడకమళ్ళ రామచంద్రరావు, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు పులి కృష్ణమూర్తిశర్మ, వారణాసి కోటేశ్వరశర్మ, శ్రీధరశర్మ, నందికొండ చంద్రయ్య, పుల్లభట్ల లక్ష్మీనారాయణశర్మ, లక్ష్మీ నరసయ్య, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## పెంచిన వేతన బకాయిలు చెల్లించడం పట్ల సీఐటీయూ హర్షం



**మిర్యాలగూడ నవభూమి జూన్ 12:-** మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాల బకాయిలు చెల్లించడం పట్ల సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిఐటియు పోరాట ఫలితంగా అధికారులు దిగివచ్చి పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేశారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని ఎన్నో ఏళ్లుగా సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని కానీ కొన్నాళ్లపాటు పెంచిన వేతనాలు అమలు చేయలేదని ఆరోపించారు. పెంచిన వేతనాలు బకాయిలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళన చేశామని గుర్తు చేశారు. సంబంధిత మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేశామని స్థానిక సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు స్థానిక ఎమ్మెల్యేకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశామని చెప్పారు. పెంచిన వేతనాల బకాయిలు చెల్లించేలా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. దాని ఫలితంగా పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేశారని చెప్పారు. మున్సిపల్ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెంచిన వేతనాల బకాయిలు మంజూరు చేసినందుకు అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, తేలుకుంట్ల పాపిరెడ్డి, గుణగంటి రామచంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకన్న ఉన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థపై అవగాహన

**రామకృష్ణాపూర్-నవభూమి :**ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పై సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు పట్టణ ముఖ్య కూడలిలో గురువారం అవగాహన కల్పించారు.బాల కార్మికుల సంకెళ్లని తెంచుదాం ప్రభుత్వానికి ఫిర్యాదు చేద్దాం అనే నినాదంతో కూడిన కరపత్రాల పట్టణంలో విడుదల చేసారు. అనంతరం సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె మాట్లాడారు.బాలలు, బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతే దేశ భవిష్యత్తు అంధకారమవుతుందని అన్నారు. బాలలకు తగిన విద్యాభ్యాసం, శిక్షణ అందించి విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రభుత్వంతో పాటు సమాజం కూడా బాధ్యతగా గుర్తించాలని అన్నారు.వ్యవసాయ సంస్కరణలు, ఉపాధి కల్పన పథకాలు, పేదల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించటం,అవ్యవస్థీకృత రంగాలను ప్రోత్సహించటం, సహకార సంఘాల ఏర్పాటు, సాంఘిక భద్రతా పథకాల రూపకల్పన వంటి చర్యలు పరోక్షంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉపయోగపడతాయని అన్నారు.ఇలాంటి వాటిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. బాలలను కార్మికులుగా మార్చే హక్కు ఎవరికీ లేదని, బాలలను కార్మికులుగా మార్చిన వారిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి, వారి సంకెళ్ళను తెంచే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఈ



కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు, సైకాలజిస్ట్ డా. అంబాల సమ్మయ్య, సభ్యులు రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

### ఏరువాక పౌర్ణమి ప్రారంభంలో ఆకు పచ్చ తువాలు చుట్టి అరక పట్టిన ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి జూన్ 12:-** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి నిర్వహించారు. రైతు పొలంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ దుక్కి దున్ని ప్రారంభించారు.ప్రతి ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని గుర్తుచేశారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో నెత్తిన ఆకు పచ్చ తువాలు చుట్టి పొలంలో దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్షకుల పండగ ఏరువాక పౌర్ణమి అని, ప్రకృతిని, భూమిని గౌరవించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వర్ష రుతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు భూమి పూజ చేస్తారని, నాగలి, ఎద్దులు, ఇతర సేద్యానికి సంబంధించిన పనిముట్లను పూజిస్తారని తెలిపారు. వ్యవసాయం, ప్రకృతి మధ్య సంబంధాన్ని గుర్తుచేస్తుందని అన్నారు.రైతులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సాయం, మద్దతు ధర ఇస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## సామాన్యులకు ప్రైవేటు విద్య అందుబాటులోకి తేవాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

### నవజీవన్ శ్రీ వాగ్దేవి స్కూలును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 12:-**ప్రైవేటు విద్యా సంస్థలు విద్య సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో నవజీవన్ స్కూల్ శ్రీవాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, పందిరి అనిత, బల్గూరి శీను, కాంగ్రెస్ నాయకులు శరత్, పర్వేజ్, నిర్వాహకులు సోమగాని శ్రీను, కరస్పాండెంట్ సోమగాని భవ్య, కుంచకూరి సాయి ప్రసాద్, ఓరుగంటి కిషోర్, జిల్లేపల్లి వాసు, యాద మల్లికార్జున్ పాల్గొన్నారు.

## కాల్వకట్ట మట్టిని వ్యవసాయ పొలాలకు తరలింపు



**పెన్‌పహాడ్, ప్రతినిధి జూన్ 12 ( నవభూమి ):** మండల పరిధిలోని దుపహాడ్ గ్రామ శివారు నుండి న్యూ బంజారా హిల్స్ తండా వెళ్లే రోడ్డులో ఎస్సారెస్పీ కాలువ ఉంది. దీనికి ఇరువైపుల కాల్వ కట్టలు పోసిన మట్టిని తమ సొంత ప్రయోజనాల కొరకు వారి వ్యవసాయ భూముల్లో కలుపుకుంటున్నారు అని చుట్టుపక్కల ఉన్న చిన్న సన్నగా రైతులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మాకు వ్యవసాయం చేసుకోవడానికి బోర్లు వేసినా పడకపోవడంతో ఎస్సారెస్పీ కాలు నమ్ముకొని కొద్ది గొప్పో పంటలు పండించుకుంటున్నామని అలాంటి కాలువ కట్టలను చెడగొట్టి మట్టిని మాయం చేయడంతో ఆయా గ్రామాల పరిధిలోని కాల్వ భూములను ఆక్రమించుకొని పొలాలుగా మారుస్తున్నారు. చదునుగా మారిన భూములను ఆక్రమించుకొని కొందరు సేద్యం చేస్తున్నారు. ఎస్సారెస్పీ కాల్వకు రక్షణ లేకపోవడంతో కింద ఉన్న రైతులకు సాగునీరు అందక రైతుల అవస్థలు పడుతున్నారు. కావున ఎస్సారెస్పీ కాలువను రక్షించి దిగువ స్థాయి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# విద్యతో ఆర్థిక అసమానతలు దూరం

**సిరిసిల్ల జూన్ 12 నవభూమి బ్యూరో :**విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి,ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝుప్రొఫెసర్ జయ శంకర్ బడిబాటలో భాగంగా సిరిసిల్లలో విద్యార్థులకు యునిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీవిద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 720 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు,యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాటలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ



పాఠశాలలోని విద్యార్థులకు అన్ అకాడమీ ద్వారా ఐఐటి, నీట్ తదితర పోటీ పరీక్షలపై శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పేరెంట్ టీచర్ మీటింగ్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే ఎంఈఓ, డీఈఓ ఇతర అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి వినోద్, ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మాగాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాలను

# ముందుకు తీసుకువెళ్దాం:మంత్రి జూపల్లి





**వీపనగండ్ల జూన్ 13 నవభూమి :**మహాత్మాగాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకు వెళ్దామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం పానుగల్ మండలం తెల్లరాళ్లపల్లి, కేతేపల్లి, జమ్మాపూరం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాదయాత్ర చేశారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... అనాడు బ్రిటిష్ పాలనలో వివక్షకు, అరాచకాలకు వ్యతిరేకంగా గాంధీ ఎన్నో పోరాటాలు చేశారని, అనేక మంది స్వాతంత్య సమరయోధులను ఏకం చేసి స్వతంత్ర పోరాటాన్ని ముందుకుతీసుకెళ్లారని అన్నారు. కూడు, గూడు, గుడ్డ ప్రతీ ఒక్కరికి అందించాలనేది గాంధీ ఆలోచన అని, ఆయన ఆశయ సాధనకు ఇందిరా గాంధీ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.రాజ్యాంగ రచన కోసం అంబేద్కర్ రేయింబవళ్లు శ్రమించారని, అంటరానితనాన్ని నిషేధించి.. ఊరూరా నిలువెత్తు విగ్రహమై నిలిచారని పేర్కొన్నారు. భారతదేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. మహాత్మగాంధీ, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. అలాగే భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### గుర్తింపు సంఘం ప్రతినిధులతో

# ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**రామగిరి, జూన్ 12 నవభూమి న్యూస్:**రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా సెక్యూరిటీ చెక్ పోస్ట్ లలో తలుపు, కిటికీలు లేనిచోట నూతన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ, సివిల్ విభాగాలలో ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం, ఏరియాలోని సెక్యూరిటీ చెక్ పోస్ట్ లలో ఎ.సి.లను అమర్చడం, ఓసిపి-1, ఓసిపి-2 ఉపరితల గనులలో స్క్రాప్ యాడ్ ఏర్పాటు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో త్రాగు నీటి కోసం బోర్ వేయించడం, సెంటినరీ కాలనీలో పారిశుధ్య పనులు చేయడం, ఓసిపి-2 లోని ఎస్ అండ్ డి, ఎలక్ట్రికల్ సెక్షన్స్ లో ఆర్.ఓ. ప్లాంట్ ను ఏర్పాటు చేయడం, ఓసిపి-2 బేస్ వర్క్ షాప్, డంపర్ సెక్షన్ నుండి మిషన్ షాప్ వరకు రూఫ్ రేకులు మార్చడం, ఓసిపి-2 బేస్ వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గది, మరుగుదొడ్లను నిర్మించడం, ఆర్జీ-3, ఎపిఎలోని జనరల్ మేనేజర్ కార్యాలయం, వివిధ ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ ల కార్యాలయాలను ఆధునీకరించి, నూతన



సామాగ్రి ఏర్పాటు చేయడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, ఇ.గంగాధర్, బి.భాస్కరరాజు, ఏరియా ఇంజనీర్లు వై.వి. శేఖర బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయభాస్కర్, చంద్రశేఖర్, టి.రఘు రామ్, షబ్బీరుద్దీన్, అధికారులు మతీన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.


## అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను పంపించాలి



**రామకృష్ణాపూర్-మందమర్రి-నవభూమి :**అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను తప్పని సరిగా పంపించాలని అంగన్వాడీ జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం మందమర్రి మున్సిపాలిటీ విద్యానగర్ సెక్టార్ 1వ జోన్ 3వ అంగన్వాడి కేంద్రం లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ3 నుండి 5 సంవత్సరాల వయసు గల పిల్లలందరినీ పూర్వప్రాథమిక విద్య కార్యక్రమాలకి తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తెలిపారు.అప్పుడే వారి శారీరక మానసిక ఎదుగుదల సక్రమంగా ఉంటుందని తల్లులకు తెలిపారు.అనంతరం చిన్నారులకి అక్షరాభ్యాసం చేయుంచి ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి,సూపర్వైజర్ సరిత అంగన్వాడి టీచర్స్ ,ఆయాలు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నోటు బుక్స్,పుస్తకాల పంపిణీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి :**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం హాజీపూర్ మండలంలోని గడ్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ, ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి పి తిరుపతి రెడ్డి అధ్యక్షతన పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉపసర్పంచ్ బేర వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఉచితంగా అందించేటువంటి పుస్తకాలు, యూనిఫాములు, నోట్ బుక్ లు సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి,మంచి స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి భూమేష్ ,షాబీర్ ,శ్రీనివాస్,రవీందర్,ఉపాధ్యాయురాలు రేణుక పాల్గొన్నారు.



## ఆనాధలకు చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆపన్న హస్తం

### జాటోత్ డేవిడ్ రాజు చార్లెట్ హెూం సూర్యాపేట వ్యవస్థాపక అధ్యక్షులు



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** స్థానిక మండల కేంద్రం లోని చిల్పకుంట్ల గ్రామం లో ఇటీవల కాలంలో పంతం పరశురాము సుభద్ర ఆకాల మరణ వార్త సోషల్ మీడియా ద్వారా విని వాళ్ళ యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని చిన్న తనంలో నే తండ్రి పంతం పరశురాములు ఏడు సంవత్సరం క్రితం కోల్పోయినా బాధ నుండి కోలుకోక ముందే ఇటీవల తల్లి పంతం సుభద్ర కామెర్లు, విపరీత జ్వరం తో వైద్యం చేయించుకొనే స్థోమత లేక మరణించడం చాలా బాధాకరం అనీ వారికీ ఇద్దరు కుమారులు పంతం సవీన్ (15), పంతం మహేష్(8) కుమార్తె పంతం శ్రావణి (13) ఆనాధలుగా మిగిలిపోయారని, ఇప్పటి వరకు వారికీ సొంత జాగా, ఇల్లు లేకపోవడం తో ముగ్గురు సొంత ఇల్లు లేక చదువు కునే స్థోమత లేక తీవ్ర ఇబ్బందులు పడటంతో సి. డబ్ల్యు. సి, ఐ. సి. డి. యస్ కమిటీలు పర్మిషన్ ఇస్తే పిల్లలను చదివించడానికి మేము ముందుకు వస్తాము అనీ తెలియపర్చినారు. అనంతరం చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, ప్రధాన కార్యదర్శి జాటోత్ శేఖర్ వారి కుటుంబనికి నెలకు సరిపోను నిత్యావసర సరుకులు,పిల్లలకు బట్టలు, దుప్పట్లు పంపిణి చేశారు. ఇప్పటి వరకు వారి పెద్ద నాన్న పంతం నగేష్ సునీత దంపతులు కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రెండు సార్లు సామాజిక సేవా అవార్డు గ్రహీత దుర్గం ప్రభాకర్, బోనగిరి లింగయ్య, నకిరేకంటి సైమన్, పిట్టల సామెల్, అమ్మమ్మ గుండెల్లి సర్వమ్మ, పంతం యాకయ్య, బొజ్జ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 12 :**భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్పురం గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట, అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ హాజరై అంగన్వాడి పిల్లలు , ఆరోగ్య కార్యకర్తలు పిల్లల తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు అనంతరం ప్రభుత్వం నూతనంగా అంగన్వాడికి అందిస్తున్న ఎగ్ బిర్యానీ పిల్లలందరికీ వడ్డించారు అనంతరం మామయ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ ప్రీస్కూల్లో చేర్పించారని కోరారు.వారికి నూతన పద్ధతిలో చదువు మరియు వారి మానసిక ఎదుగుదలకు అవసరమైన విజ్ఞానాన్ని ప్రోత్సహించడంతోపాటు సక్రమమైన పోషకాలను అందిస్తూ వారు శారీరకంగా దృఢం అయ్యేవిధంగా అంగన్వాడీలో తోడ్పడుతున్న అని ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని తల్లిదండ్రుల సద్వినియం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంగ, ఆరోగ్య కార్యకర్త అనురాధ, ఆశాలు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా అనుమతి లేని పాఠశాలలు

### చర్యకై నోటీసులిస్తున్నాం.. ఎంఈఓ బాలునాయక్




**మిర్యాలగూడ నవభూమి జూన్ 12:-** ప్రభుత్వ అనుమతి లేని రిజిస్ట్రేషన్ లేని ప్రైవేట్ పాఠశాలలు ఆర్భాటాలతో మిర్యాలగూడలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాయి. ఇప్పటికే వంద వరకు చిన్న పెద్ద కార్పొరేట్ పాఠశాలలు ఉండగా కొన్ని మూత పడగా మరికొన్ని తెరుచుకున్నాయి. కొత్తగా ప్రారంభమైన కొన్ని పాఠశాలలు విశాల భవనాల్లో, ఇరుకు భవనాల్లో క్రీడా మైదానాలు లేకుండా, ఒకటి రెండు క్రీడా మైదానాలతో ప్రారంభమయ్యాయి. అనుమతుల కోసం విద్యాశాఖలో కొంతమంది దరఖాస్తు చేసుకున్నారని అయితే అనుమతులు రాలేదని తెలిసింది. అనుమతులు లేని పాఠశాలల గురించి మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్ ను అడగ్గా అనుమతులు లేని పాఠశాలలకు నోటీసులు జారీ ప్రక్రియ ప్రారంభించామని గురువారం వీకే కోగంటి ఇంటర్నేషనల్ స్కూల్ కు నోటీస్ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా అనుమతులు లేని పాఠశాలలకు నోటీసులు జారీ చేస్తామని సంతృప్తకర సమాధానం రాకుంటే శాఖపర, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎంఈఓ బాలునాయక్ హెచ్చరించారు.

## గవర్నర్ పోచంపల్లి పర్యటనలో అపశృతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 12 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గవర్నర్ పర్యటనలో భాగంగా మందిరం పక్క పొంటి ఏర్పాటుచేసిన జనరేటర్ వైర్ లాగుతుండగా గవర్నర్ పర్యటన చూడ్డానికి వచ్చిన చేనేత కార్మికుల చింతకింది యాదగిరి పక్కన ఉన్న రాయి తల మీద పడి తీవ్రంగా గాయమైంది వెంటనే అక్కడే ఉన్న ప్రభుత్వ వైద్య ం బృందం ఆయనకు వెంటనే గాయానికి చికిత్సను అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద మాట్లాడుతూ గాయం తీవ్రం కాదని తల మీద రాయపడి ఎంతో గాయం ఏర్పడి రక్తస్రావం జరిగిందని ఎలాంటి కుట్లు లేకుండానే చికిత్సను అందించాలని ఆయన తెలిపారు.



ఆదిలాబాద్-నవభూమి:ఆదిలాబాద్ జిల్లాలో వానకాలం సాగు ప్రారంభమైంది. సాగు కోసం భూములను సిద్ధం చేసుకున్న రైతులు నాలుగు రోజుల నుంచి వానలు పడుతుండడంతో విత్తనాలు వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది

# అందని రైతు భరోసా

5.60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.అధికంగా పత్తి పంటను 4 లక్షల ఎకరాల్లో సాగు చేయనున్నారు. వీటితోపాటు సోయా, కంది పంటలను కూడా వేస్తారు. గతేడాది పత్తి విత్తనాల కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ యేడాది అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సరిపడా విత్తనాలను సరఫరా చేస్తున్నారు. ఏటా విత్తనాలు, ఎరువుల ధరలు పెరుగుతుండడంతో రైతులకు పెట్టుబడులు కూడా పెరిగాయి. పత్తి ఎకరం సాగు చేయడానికి రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని రైతులు అంటున్నారు.దళారులే ఆధారంబీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకంలో భాగంగా ఎకరాకు రూ.10 వేల చొప్పున పంపిణీ చేసింది. ఏటా సీజన్‌కు ముందుగానే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో అన్నదాతలు తమకు అవసరమైన విత్తనాలను కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచుకునే వారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం అమలు నామమాత్రంగానే మారడంతో పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సి వస్తుంది. దీనిని అవకాశంగా భావించి దళారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. అధిక వడ్డీలు వసూలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారు.

నవభూమి
www.navabhoomi.in
8
హైదరాబాద్
శుక్రవారం
13,జూన్,2025

## కంప్యూటర్ ల్యాబ్ కోసం పది లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చిన గవర్నర్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 12 :**గురువారం గవర్నర్ జి ష్ణుదేవ్ వర్మ పర్యటనలో భ భాగంగా చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు గవర్నమెంట్ కళాశాలలోని విద్యార్థులకు సరైన కంప్యూటర్ల లేకపోవడం ఇబ్బందులుగా ఉంటుందని ఆయన గవర్నర్ కి వినతి పత్రాన్ని అందించడంతో దానికి వెంటనే స్పందించిన గవర్నర్ 10 లక్షల రూపాయల తన సొంత నిధులతో విరాళం ప్రకటించారు .విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం తనవంతుగా ఈ విరాళాన్ని అందిస్తున్నానని భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడే విధంగా ల్యాబ్ను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.

## బొత్తలపాలెం అంగన్వాడి కేంద్రం 1, 2, కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బడిబాట కార్యక్రమం





**పాలకవీడు,జూన్ 12 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బొత్తలపాలెం అంగన్వాడి కేంద్రం 1, 2, కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బడిబాట కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్, ప్రైమరీ స్కూల్ టీచర్స్ ల ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని ప్రతి ఇంటి తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి వారిని సందర్శించి అంగన్వాడి స్కూల్లో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రీస్కూల్ వర్క్ బుక్స్, పెగ్గ్ బోర్డ్, మూడు నుండి నాలుగు సంవత్సరాలలోపు పిల్లలకు ఎల్కేజీ, నాలుగు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు యూకేజీ, అనేకరకాలైన కథల పుస్తకాలు, పూర్వ గణిత భావనలు, ప్రీ స్కూల్ కు సంబంధించిన ఆట వస్తువులు టేబుల్స్ రంగురంగుల బొమ్మలు మేధో వికాసాన్ని పెంపొందించేందుకు ఇప్పుడున్న ప్రభుత్వ ఆదేశాల మేరకు వినూతమైన పాఠ్య పుస్తకాలు వారికుండే వసతులు స్కూల్, యూనిఫామ్స్, మెరుగైన విద్య వైద్యం సరికొత్తగా రూపుదిద్దుకున్నాయి, భోజన సౌకర్యం ఇంకా మెరుగుపరిచేందుకు ప్రభుత్వ నిర్ణయాల మేరకు మంచి భోజనం అందించాలని నిర్ణయించారు,అంగన్వాడి ప్రీ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం బోధన పద్ధతి చాలా చక్కగా రూపుదిద్దుకుంది, కావున అందరూ మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించాలని చెప్పడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, అంగన్వాడి టీచర్స్, జానకమ్మ ప్రేమలత, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు పూలా సింగ్, ఝాన్సీ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన తహసిల్దార్ ధరావత్ లాలునాయక్

**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 12( నవభూమి ):** విద్యార్థుల్లో అసమానతలను తొలగించి అందరూ సమానంగా ఉండాలనే భావనతో రూపొందించిన ఏకరూప దుస్తులను ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందజేస్తుంది అని పెన్ పహాడ్ తాహసిల్దార్ ధరావతు లాలు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ధూపహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన పాల్గొని ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇటికాల నగేష్, ఉపాధ్యాయురాలు పి వాణి మాతంగి సరోజ నన్నెపంగా మార్తమ్మ విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



**పాలకుర్తి నవభూమి జూన్ 12:**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు..జనగామ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బడికే సోమన్న ఇటీవల గుండెపోటుతో మరణించగా, దశ దిన కర్మకుబీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ గురువారం హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిమాచర్ల ఎల్లయ్య,ముత్తరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకింది ఉపేందర్,ముత్తారం గ్రామ సీనియర్ నాయకులుకర్రే రవీందర్,ముత్తారం గ్రామ బబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,యూత్,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసారంలో ఎమ్మార్వో ఎంపీడీవో చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ

### పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించండి-ఎమ్మార్వో రవీందర్





**మోమిన్‌పేట్-నవభూమి (ప్రతినిధి)** మండల పరిధిలోని కేసారం గ్రామంలో బుధవారం నాడు స్థానిక ఎమ్మార్వో రవీందర్ ఎంపీడీవో విజయలక్ష్మి లు ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లలకు పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు అలాగే యూనిఫామ్ ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారు కాబట్టి వారి చేతనే మీ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది కాబట్టి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని వారు తల్లిదండ్రులకు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని వారు ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో రవీందర్ పంచాయతీ సెక్రెటరీ రవి, అంగన్వాడి టీచర్ నిర్మల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పూలమ్మ భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు శ్యామల లక్ష్మి, గ్రామ పెద్దలు చంద్రయ్య అనంతయ్య ఆనందం మహిపాల్ నాయక్ అలీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ మేఘమాల పరమేశ్వర్ మల్లమాంబ నారాయణ జర్నలిస్టు మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ యూనిఫాం పంపిణీ




**మంగపేట, జూన్ 12(నవభూమి):** పి.ఎం శ్రీ రాజుపేట ఉన్నత పాఠశాలలో బడిబాట షెడ్యూల్లో భాగంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎర్రం సుమతి హాజరై పీటీమ్ మీటింగ్ ఏర్పాటుచేసి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్స్ పంపిణీ చేసారు. సుమతి మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా అందరూ విధిగా పాఠశాల హాజరై బాగా చదువుకోవాలని విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు కోడెల పంపిణీ కార్యక్రమం

**సిరిసిల్ల జూన్ 11 నవభూమి బ్యూరో :**కోడెల కొరకు ఆన్లైన్, ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న రైతులు రావాలి అవసరమైన ధృవీకరణ పత్రాలు వెంట తీసుకురావాలి.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.ఈ నెల 13వ తేదీన శుక్రవారం ఉదయం 09.00 గంటలకు వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న రైతులు ధృవీకరణ పత్రాలతో రావాలని సూచించారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు.జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ తెలిపారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

## రైతుల భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 12 (నవభూమి ప్రతినిధి):**రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని గడ్డమల్లయ్యగూడ గ్రామ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల దగ్గరకే రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రభుత్వం పంపి భూ సమస్యలు పరిష్కరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించి అనేక రకాల పౌర సేవలతోపాటు ప్ర భుత్వ పథకాలకు అవసరమైన పలురకాల ధ్రువీకరణపత్రాలు ఉచితంగా అందిం చేందుకు ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు న్యాయం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### మండల విద్యాశాఖ అధికారిని పొడెం మేనక



**మంగపేట, జూన్ 12(నవ భూమి):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అని మండల విద్యాశాఖ అధికారిని పొడెం మేనక అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు గురువారం రీ ఓపెన్ చేయడం జరిగినది అని అలాగే పాఠశాల విద్యార్థులకు ఉచిత యూనిఫాం నోట్ బుక్స్ మరియు పాఠ్యపుస్తకాలు అందజేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో పేరెంట్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రభుత పాఠశాలల్లో విద్యార్థుల నమోదును అధిక సంఖ్యలో చేసి ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పాఠశాలలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గూర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగినది.ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గూర్చిఅవగహన కల్పించారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్య ,ల్యాబ్ సౌకర్యం,ఆటపాటలతో కూడిన విద్యార్థి కేంద్రీకృత విద్యాబోధన,ఉచిత యూనిఫాంలు,పుస్తకాలు, నోట్ బుక్స్,మధ్యాహ్న భోజనం,ఆడపిల్లలకు కరాటే శిక్షణ,వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తదితర ఎన్నెన్నో వైవిధ్యభరితమైన కార్యక్రమాలతో కూడిన నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందని ,కావున విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాల్లో నమోదు చేపించి ప్రభుత్వం పాఠశాల లకు పూర్వ వైభవం కల్పించాలని ,ఈ దిశగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా సహకరించాలని,రాజుపేట ప్రధానోపాధ్యాయుడు బానోతు బాలాజీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులువెంకటస్వామి,ఉపాధ్యాయులు , సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, అనంత రావు ,వందన మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్

### దోమలోని బాలికల పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ




**పరిగి,జూన్ 12 ( నవభూమి):**పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందని ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ విద్యతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సదుపాయాలను కల్పిస్తుంది అన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బోధన, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంతో పాటు తదితర సదుపాయం కల్పిస్తూ అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అనుభవాగ్నిలైన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తూ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించేందుకు శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సురేష్,సీసీ జంగయ్య, ఉపాధ్యాయులు రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

**వాంకిడి-నవభూమి :**వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి పోకో ఆక్స్ టూ మొబైల్. పోగొట్టుకోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వాంకిడి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగలించబడిన ప్రతి ఒక్కరు కూడా త్వరగా స్పందించి సీఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నారు.

## బడి అమ్మ ఒడి. బడి విజ్ఞాన గడి

### టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య



**వీపనగండ్ల జూన్ 13 నవభూమి :**సరాస్వతిగుడి. భవితకు మడి. బడిలో ఆటుంది. మాటుంది. పాటుంది. ఆప్యాయతుంది.వాత్సల్యత, నైతికతుంది. మానవీతుంది.శిలను శిల్పంగా మలిచే ఉలులతడి. సుద్దముక్కలతో సప్త స్వరాలు పలికించే నాదం.నల్ల బోర్డుపై ఓలలాడించే నాట్యకచేరి.సుగంధ పరిమళాలు వెదజల్లే తరువు..ఆక్సీజన్ నిచ్చేహరితవనం. మట్టిలోని మాణిక్యాల్నిదీసి, కడిగినపగడం. శీలనిర్మాణం పురుడు పోసుకునే ప్రయోగశాల.శారీరక, మానసిక, నైతిక విలువల అంకురార్పణకు యోగశాల.కల్లా కపటమెరుగని పసిపిల్లల మెదళ్లను శానపెట్టే కంసలి.నిశబ్ద రుగ్మతల పీడనలకు పాశుపతాస్త్రం. తోటమాలి.గొంగలి పురుగు, శీతాకోకచిలుకగా పరినమించే ఇతివృత్తమే బడి.పొదరిల్లులల్లుకున్న సాలీడు బడి.ఇక్కడస్నేహం ఫరిఢవిల్లుతుంది. లౌఖికత వికసిల్లుతుంది.స్వేఛకు సౌంధర్యానికి, సౌభాగ్యానికి, సౌభ్రాతృత్వాన్నికి వారధి ప్రభుత్వ బడి. ప్రేమపంచుతుంది.సప్తవిలువలు పెంచుతుంది.చల్లనివెన్నెల సోయగం..నులివెచ్చని ఉషాకిరణం బడి.బాధతప్పులు..చెదిరినహృదయాలు..చిరిగిన బట్టలు..బోసిపోయిన నవ్వులు..తడారిన తనువుల సేదతీర్చే బడి.ఉచితతిండి.. ఉచిత పుస్తకాలు.. ఉచిత దుస్తులు.. డిజిటల్ పాఠాల మాబడి. క్షణీకావేశానికో,మానసికావేశానికో ప్రాణాలు హరించే బడికాదు.. మాగుడి.బుద్ధియోగులు,గురుతుల్యులు, జ్ఞానశిల్పుల సన్నిధిలో, కల్మషం ఎరుగని పిల్లలు..కపటం లేని యద సవ్వడిలో పరిఢవిల్లే భావిభారత సౌధం మనబడి"..!!

## మానవత్వం చాటుకున్న మహేష్



**మహాముత్తారం జూన్12 నవభూమి:** మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన బొద్దు మహేష్ తన స్వగ్రామం నుండి కాటారం వెళ్తుండగా మార్గమధ్యంలో దాదాపు 22వేల రూపాయల విలువైన మొబైల్ ఫోన్ దొరికింది. సాధారణంగా ఎవరికైనా మొబైల్ దొరికితే దానిని స్విచ్ ఆఫ్ చేసి దాచుకుంటారు కానీ మహేష్ అలా చేయకుండా మానవత్వాన్ని చాటుకున్నాడు. కొత్తపల్లి లంబాడి తండాకు చెందిన రాజు నాయక్ సెల్ ఫోన్ పోగొట్టుకోగా అతనిని సంప్రదించి నిజాయితీగా మొబైల్ అప్పజెప్పాడు. మహేష్ మండల తహసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు ఉంటాడు. అతని నిజాయితీని మెచ్చుకొని మొబైల్ వ్యక్తి అతనికి కృతజ్ఞతలు తెలియజేశాడు. మహేష్ ను కార్యాలయ సిబ్బంది, స్నేహితులు, మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## 14న జాతీయ లోక్ అదాలత్



**సిరిసిల్ల జూన్ 12నవభూమి బ్యూరో :**జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పీ నీరజ.ఈ నెల 14వ తేదీన శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పీ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు, కక్షిదార్లు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

## పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యుజె(ఐజెయు) అధ్యక్షుడి బరిలో వంశీ

### మద్దతు ప్రకటించిన రామగిరి ప్రెస్ క్లబ్



**రామగిరి, జూన్ 12 నవభూమి :**పెద్దపల్లి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ టియుడబ్ల్యుజె(ఐజెయు) అధ్యక్షుడి బరిలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లోజుల వంశీ బరిలో నిలిచారు. ఈ మేరకు గురువారం సెంటినరీ కాలనీ లో రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. గోదావరిఖని ప్రెస్ క్లబ్ సెక్రటరీ పందిళ్ళ శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు పాలకుర్తి విజయ్, జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ కె.ఎస్.వాసు తో పాటు వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తనను గెలిపిస్తే జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మెజారిటీ సభ్యులందరు వంశీ కి మద్దతు ప్రకటించారు. ఆదివారం జరిగే ఎన్నికల్లో వంశీనే గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెస్ క్లబ్ భాద్యులు పీవీ.రావు, బుర్ర తిరుపతి గౌడ్, పొన్నం శ్రీనివాస్, జ్యోతుల ప్రవీణ్ , కాపర్తి వెంకటేష్, పెరబోయిన రవీందర్, చిందం రమేష్, మల్యాల రమేష్, సూత్రం శ్రీధర్, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్, ఊట్ల తిరుపతి రెడ్డి, బర్ల వెంకటేష్, కాపర్తి అభిలాష్, గాజుల రఘుపతి, ఏకు రవీంద్ర, సిద్ధం ప్రదీప్, దాసరి భరత్, జి.కె.రాజు, నాంసాని సందీప్, బొల్లపెల్లి సాయి కుమార్, దొంతుల మణికంత, పానుగంటి సంజీవ్, తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద దళిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ అండ

### గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం



**రామగిరి, జూన్ 12 నవభూమి న్యూస్:**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవ నగర్ లో దళిత కుటుంబానికి చెందిన బెజ్జాల అనిల్-మమత కు పెద్దపెల్లి రెడ్ క్రాస్ సొసైటీ అండగా నిలిచింది. కూలీ నాలి పని చేసుకునే అనిల్ కుటుంబం పూరీ గుడిసెలో నివసిస్తుంది. ప్రతి వర్షాకాలం ఈ గుడిసెలో ఉండడం వారికి,ఇద్దరు పిల్లలకి ఇబ్బందిగా మారింది.గతంలో పక్కనే గోడల వరకు ఆగిపోయిన గృహం ఉంది.ఈ విషయంపై స్థానిక తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు తెలియజేశారు దీంతో వారు స్పందించారు. ఆ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తామని దాతలు ముందుకు వచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు,రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు,సభ్యులు మీసాల సత్యనారాయణ, పోరండ్ల పరమేశ్వర్,రేకులపల్లి శాశంక, గర్రెపల్లి సంపత్ కుమార్ వేల్పూరి సంపత్ రావు,కంకటి శ్రీనివాస్, బత్తుల రమేష్, పంపాటి శ్రీకాంత్ లు కలిసి ఇప్పటి వరకు 40 సిమెంట్ బస్తాలు, 16 రేకులు, 8 ఇనుప పైపులు, రెండు ట్రిప్పుల బ్రిక్స్, రూ. 20వేలు సుతారి ఖర్చు కింద ఇచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ కి రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాద్రాపు ప్రశాంత్, బొంగురాల రవి, కొవ్వూరి సురేష్, వేగోళపు మల్లయ్య, సందెవేన కుమార్ యాదవ్, బెజ్జాల రాజయ్య, భోగే సతీష్, లింగాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం

**పరిగి, జూన్ 12 (నవభూమి)** దోమ మండలం మోత్కూరు గ్రామానికి చెందిన బజార్ల వెంకటయ్య గురువారం ఉదయం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న చాకలి మూలింటి శ్రీనివాస్ అంత్యక్రియల తక్షణ అవసరల నిమిత్తం కొరకు తన వంతు సహాయంగా 5000 /- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



